


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని దివ్యశ్రీ

# విద్యార్థినులకు బహుమతులు

**వడ్లమూడి (పొన్నూరు), న్యూస్‌టుడే:** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని వీవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసుటికల్ సైన్సెస్‌లో జరిగిన పోటీల్లో వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మశీ విద్యార్థినులు ప్రతిభ చూపి బహుమతులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు చెప్పారు. తమ కళాశాలకు చెందిన ఎన్. దివ్యశ్రీ 'యాన్ ఓవర్ వ్యూ ఆన్ జికా వైరస్' అనే అంశంపై పోస్టల్ ప్రజంటేషన్‌కు ప్రథమ బహుమతి లభించిందన్నారు. సిహెచ్ నీలిమ 'బయో డీ గ్రేడేషన్ ఆఫ్ పీఈటీ' అనే అంశంపై ఇచ్చిన పోస్టల్ ప్రజంటేషన్‌కు ద్వితీయ బహుమతి సాధించారన్నారు. విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, డాక్టర్ కె.రాజ్యలక్ష్మి అభినందించారు.

Eenadu - 24-07-16

24/7/2016